Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 205 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 24 - 3 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

# చంద్రబాబు అనే నేను చెబుతున్నా... దేశంలో పరిశ్రమలకు ఏపీనే బెస్ట్ ప్లేస్

**- స్టీల్ ప్లాంట్‌కు ఫౌండేషన్ కాదు... స్టీల్ సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం - దేశ ఉక్కు అవసరాలు తీర్చేలా ఏపీ అభివృద్ధి సాధిస్తోంది - ఉత్తరాంధ్రకు ఊపు తెచ్చే ప్రాజెక్ట్... రాష్ట్రాన్ని ప్రగతి బాట పట్టించే ప్రాజెక్ట్ - రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడి... 1 లక్షకుపైగా ఉద్యోగాలు - రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు - ఏఎం - ఎన్ఎస్ ఇండియా ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**













**అనకాపల్లి/పాయకరావు పేట, (రాజధాని వార్తలు):** అనకాపల్లిలో జరిగిన శంకుస్థాపన స్టీల్ ప్లాంట్‌కు మాత్రమే కాదని... స్టీల్ సిటీ నిర్మాణం కోసమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏపీకి రావడం చాలా మంచి పరిణామమని.. అనకాపల్లి, ఉత్తరాంధ్ర ప్రాంతంతో పాటు రాష్ట్రం ప్రగతి వైపు పరుగులు పెట్టడానికి ఈ స్టీల్ ప్లాంట్ ఉపకరిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. చంద్రబాబు నాయుడు అనే నేను చెబుతున్నా... పరిశ్రమలకు ఏపీనే బెస్ట్ ప్లేస్ అంటూ సీఎం ప్రకటించారు. సోమవారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు శంకుస్థాపన ఘనంగా జరిగింది. కేంద్ర మంత్రి హెచ్‌డి కుమార స్వామి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ప్లాంట్ సంస్థకు చెందిన ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి శంకుపస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."20 నెలల్లోనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏర్పాటును శంకుస్థాపన చేసుకున్నాం. ఈ భారీ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షమంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఈ ప్రాజెక్టు రావడానికి కృషి చేసిన ఆదిత్య మిట్టల్, మంత్రి నారా లోకేష్‌ను అభినందిస్తున్నా. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం భూమిని ఇచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు. రెండు దశల్లో నిర్మితమయ్యే ఈ ఉక్కు పరిశ్రమ ద్వారా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. రూ.1.35 లక్షల కోట్లు పెట్టుబడులు రానున్నాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సంస్థకు జాతీయ స్థాయిలోనే కాదు... ప్రపంచ వ్యాప్తంగా చాలా మంచి పేరుంది. ఇలాంటి సంస్థ ఏపీకి రావడం చాలా మంచి పరిణామం. అందుకే చెబుతున్నాను.

ఇవాళ జరిగిన శంకుస్థాపన స్టీల్ ప్లాంట్ కోసం మాత్రమే కాదు...స్టీల్ సిటీకి జరిగిన శంకుస్థాపన. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్టు కూడా నిర్మాణం జరుగుతుంది. 2028 నాటికి ప్లాంట్‌లో మొదటి దశ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్టర్ ఫర్నేన్, డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట ఫర్నేస్ నిర్మాణం పూర్తి చేస్తారు. అలాగే జాతీయ రహదారిని అనుసంధానిస్తూ 4 లేన్ల రహదారి కూడా పూర్తి అవుతుంది. పరిశ్రమకు ముడి ఇనుము సరఫరా కోసం పైప్ లైన్ కూడా వేయబోతున్నారు. ఈ ప్లాంట్ కోసం పైప్ లైన్ వేయాలని ప్రధానిని కోరితే వెంటనే అంగీకరించారు. ఉక్కు ఉత్పత్తి ఒక్కటే కాదు ఆర్థిక లావాదేవీలతో విద్య, వైద్యం, ఉద్యోగాలతో ఈ ప్రాంత రూపు రేఖలు మారతాయి" అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ఎక్స్ పీరియన్స్ జోన్ సందర్శన**

శంకుస్థాపన కార్యక్రమానికి ముందు అదే ప్రాగంణంలో ఏర్పాటు చేసిన ఎక్స్ పీరియన్స్ జోన్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. సీఎంతోపాటు కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాస వర్మ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎక్స్ పీరియన్స్ జోన్‌ను సందర్శించారు. AM-NS ఇండియా ప్లాంట్‌కు సంబంధించిన వివరాలు, ఉక్కు రంగంలో AM-NS ఇండియా సంస్థ ప్రగతి వంటి అంశాలపై ప్రదర్శించిన వీడియోలను తిలకించారు. దశల వారీగా ఏర్పాటు చేయబోయే స్టీల్ ప్లాంట్ మీనియేచర్ ను సీఎం, కేంద్ర మంత్రులు, డిప్యూటీ సీఎం, మంత్రులు తిలకించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, టీజీ భరత్, అచ్చెన్నాయుడు, గుమ్మిడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ సీఎం రమేష్, అనకాపల్లి జిల్లా ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఆర్సెలార్ మిట్టర్ ఎగ్జిక్యూటీవ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఆర్సెలార్ మిట్టల్ సీఈఓ ఆదిత్య మిట్టల్, నిప్పన్ స్టీల్ ప్రతినిధులు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.






# హోర్ముజ్‌ను దాటిన భారత నౌకలు జగ్ వసంత్, పైన్ గ్యాస్

**న్యూఢిల్లీ :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌కు చెం దిన రెండు నౌకలు హోర్ముజ్ జలసంధిని దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించాయి. పెర్షియన్ గల్ఫ్ నుంచి భారత నౌకలు జగ్ వసంత్, పైన్ గ్యాస్ అనే రెండు ఎల్పీజీ నౌకలు సోమవారం ఉదయం హోర్ముజ్‌ను దాటాయి. త్వరలోనే ఈ నౌకలు దేశీయ పోర్టులకు చేరనున్నట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దేశీయంగా గ్యాస్ కొరత నేపథ్యంలో ఈ నౌకల రాకతో గ్యాస్ లభ్యత పెరిగే అవకాశమున్నట్టు చెబుతున్నారు. ఫిబ్రవరి 29న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల అనంతరం హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో నౌకల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. వందలాది నౌకలు ఇరాన్-ఒమన్ మధ్యన నిలిచిపోయాయి. భారత దేశం దౌత్య చర్యలతో శివాలిక్, నందాదేవి నౌకలు సురక్షితంగా గత వారం గుజరాత్‌కు చేరుకున్నాయి. ఇంధన భద్రత, గల్ఫ్‌లో భారతీయుల సేఫ్టీకి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత సంక్షోభం ప్రభావం పడిన ఎక్స్‌పోర్లర్లకు రూ.497 కోట్ల రిలీఫ్ ప్యాకేజీని కూడా కేంద్రం ప్రకటించింది.



'ఇది మనకే కాదు, యావత్ ప్రపంచానికి పరీక్షా సమయం. మన నాయకులు ఎప్పటికప్పుడు సంబంధిత దేశాల నాయకులతో సంప్రదింపులు సాగిస్తున్నారు. కువైట్ వంటి దేశాలతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, సీనియర్ నేతలు ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నారు' అని విదేశాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం సోమవారంనాడు లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రస్తావిస్తూ, పరిస్థితి ఆందోళనకరంగానే ఉన్నప్పటికీ పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామని, పశ్చిమాసియాలోని కోటి మంది భారతీయుల రక్షణకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపారు.

# మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్.. జాబ్ క్యాలెండర్, ఉద్యోగ సమస్యలపై వినతులు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నంలో టీడీపీ కార్యాలయం వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ఆయా సమస్యలను నిశితంగా పరిశీలించి.. త్వరలోనే పరిష్కరిస్తానని లోకేశ్ భరోసా కల్పించారు.

**ప్రధాన విన్నపాలు ఇవే..**

ప్రజల సమస్యలను నేరుగా విని, వాటిని పరిష్కరించే లక్ష్యంతో 'ప్రజాదర్బార్' కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఈరోజు పలు కీలక వినతులను వివిధ వర్గాల ప్రజలు మంత్రి లోకేశ్‌కు అందజేశారు.

**ఆంధ్రా యూనివర్సిటీ ఉద్యోగుల విన్నపం..**

ఆంధ్రా యూనివర్సిటీలో మినిమం టైమ్ స్కేల్ మీద పనిచేస్తున్న ఉద్యోగులు మంత్రి లోకేశ్‌ని కలిశారు. తమ పదవీ విరమణ వయో పరిమితిని 62 ఏళ్లకు పెంచాలని వారు కోరారు. ఇతర ప్రభుత్వ విభాగాల్లో ఉన్న విధంగానే తమకు కూడా ఈ వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

**విద్యుత్ శాఖలో పోస్టుల గురించి..**

ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై పలువురు అభ్యర్థులు స్పందించారు. విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జూనియర్ లైన్‌మెన్ పోస్టులను కూడా ఈ క్యాలెండర్‌లో చేర్చి, వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని మంత్రిని కోరారు.

**భోగాపురం ఎయిర్‌పోర్ట్ పోర్టర్ల అభ్యర్థన..**

విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో పనిచేస్తున్న పోర్టర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో ప్రారంభం కానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తమ సేవలను ఉపయోగించుకోవాలని, తమకు ఉపాధి కల్పించాలని మంత్రి లోకేశ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఆయా సమస్యలను అధికారులు పరిశీలించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. యువతకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ భరోసా కల్పించారు.



# శివాలయంలో నగదు మాయం.. 15 రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక: ఏసీ లలిత

**కంకిపాడు, (రాజధాని వార్తలు):** విజయవాడ సమీపంలోని పెనమలూరు మండలం యనమలకుదురు శివాలయంలో నగదు చోరీతో పాటు అవకతవకలపై విచారణ చేస్తున్నామని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ లలిత తెలిపారు. దీనిపై విచారణ పూర్తిచేసి 15 రోజుల్లో కమిషనర్‌కు నివేదిక అందజేస్తామన్నారు. గత ఐదేళ్లకు సంబంధించిన రికార్డులను సైతం పరిశీలిస్తామని చెప్పారు. ఆలయ ఈఓ భవానీ, అర్చకులు కలిసి రూ.10 లక్షలకు పైగా నగదు మాయం చేసినట్లు వస్తోన్న ఆరోపణలపై అధికారులు ఇప్పటికే విచారణ ప్రారంభించారు. ఈ వ్యవహారంలో ఆలయ ప్రధాన పూజారి సాగర్, ఉద్యోగులు పూర్ణ రోశయ్యలను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆలయ ఈఓ భవాని ప్రస్తుతం పరారీలో ఉన్నారని తెలుస్తోంది. దేవాలయంలోని అంతరాలయం హుండీ తాళానికి మరో తాళం చెవి తయారు చేయించుకుని.. దాని సాయంతో ఈ నగదు చోరీకి పాల్పడినట్టు తెలుస్తోంది.

ఇటీవల ఈ చోరీకి సంబంధిత సొమ్ము పంపకాల్లో తేడా రావడంతో ఈ వ్యవహారం బహిర్గతమైంది. ఈ ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయింది. విచారణ చేపట్టాలని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో దేవాదాయ శాఖ.. ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ..ఆలయ ఉద్యోగులు, అర్చకులను విచారిం చనుంది. అలాగే ఆలయంలోని రికార్డులనూ పరిశీలించనుంది.

# వంటగ్యాస్ లభ్యతపై ప్రజలు ఆందోళన చెందొద్దు...కొరతను అధిగమించే చర్యలు

- పర్యావరణ హితమైన ఇండక్షన్ స్టవ్స్,పైప్ గ్యాస్‌పై ప్రజల్లో అవగాహనకు కృషి - అకాల వర్షాలకు రైతులు నష్టపోకుండా ముందస్తు అలెర్ట్ సందేశాలతో హెచ్చరించాం - అకాల వర్షాల పంటనష్టం అంచనాలను ఈనెల 26కు పూర్తి చేసి 31లోగా కలెక్టర్లు ప్రభుత్వానికి నివేదికలు పంపాలి - మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం - వాట్సాప్ గవర్నెర్స్ సేవలను ప్రజలు సద్వినియోం చేసుకోవాలి : రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి



**అమరావతి, (రాజధాని వార్తలు):** మధ్యప్రాశ్చ్యంలో యుద్ధవాతావరణ నేపథ్యంలో గ్యాస్ లభ్యతలో అసమానతలు పెరిగాయని అయితే వంట గ్యాస్ సరఫరాపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వంట గ్యాస్ కొరతను అధిగమించేందుకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. ఉండవల్లి సిఎం క్యాంప్ కార్యాలయంలో ఆర్టీజీఎస్ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు అంశాలపై దిశానిర్దేశం చేసిన వివరాలను మంత్రి పార్థసారథి ఏపీ సచివాలయం ప్రచార విభాగంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్యాస్ కొరతను అధిగమించడానికి ప్రత్యామ్నాయ మార్గాలైన ఇండక్షన్ స్టవ్‌లు, పైప్ లైన్ గ్యాస్ కనెక్షన్లు పెంచడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేంశం చేశారన్నారు. ఇండక్షన్ స్టవ్‌లను వాడేలా చేయడం, కంపెనీలు వాటి ఉత్పత్తి పెంచేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని తెలిపారు. పైప్ లైన్ గ్యాస్ సరఫరా విధానాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పైప్ లైన్ గ్యాస్ కోసం పైప్ లైన్ల ఏర్పాటుకు నిబంధనల పాటిస్తూ 24 గంటల్లో అవసరమైన అన్ని అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారన్నారు. ఎందుకంటే పైప్ లైన్ గ్యాస్ సరఫరాకు తక్కువ వ్యయం అవుతుందని, కాలుష్యం కూడా తగ్గుతుందని, సిలిండర్ గ్యాస్‌తో పోల్చితే ధర కూడా తక్కువ ఉంటుందని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా వంట గ్యాస్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉం డేందుకు ముందుగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టూల్స్ ద్వారా 57 రకాల అప్డేట్స్ ఇచ్చామని దీంతో రైతులు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించడంతో నష్టం తీవ్రత తగ్గిపోయిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఉదాహరణకు మిర్చి కళ్లాల్లో ఆరబెట్టిన రైతాంగం మెసేజ్ అలెర్ట్‌ల ద్వారా జాగ్రత్త పడి టార్పాలిన్ పట్టాలు కప్పి మిర్చి తడిచిపోకుండా కాపాడుకోగలిగారన్నారు. అలాగే హార్వేస్ట్ కూడా వేగంగా చేసి గోదాములకు సరుకును తరలించడంతో రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు.అకాల వర్షాల పంట నష్టం అంచనాలను ఈనెల 26 నాటికి పూర్తి ఆవివరాలను ఈనెల 27 నుండి 29 వరకూ రైతు సేవా కేంద్రాల్లో డిస్ప్లే చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఈనెల 31 నాటికి పంట నష్టం వివరాలు ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలక్టర్లను సియం ఆదేశించినట్టు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాధమిక సమాచారం మేరకు 13 వేల మంది వ్యవసాయ రైతులు, 1800 మంది ఉద్యానవన రైతులు అకాల వర్షాలతో నష్ట పోయారని తెలుస్తోందని, 9981 హెక్టార్లలో వ్యవసాయ, 1381 హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం జరిగిందన్నారు. పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో పంట దిగుబడి పెరగటం, ఇథనాల్ ప్యాక్టరీలు మొక్కజొన్న కొనుగోళ్లు తగ్గించడం వంటి కారణాలతో ధర తగ్గిందన్నారు. మొక్కజొన్న రైతులకు న్యాయం జరిగేలా కేంద్రం నుంచి నష్టపరిహారం రాబట్టేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని మంత్రి తెలిపారు. ఐవీఆర్ఎస్ ద్వారా శాఖల పనితీరును అంచనా వేస్తూ నివేదికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి పార్థసారథి చెప్పారు. సాంకేతికతను వినియోగించి ప్రజల సమస్యలు సత్వరం పరిష్కారించేలా ప్రత్యేక శ్రద్ద పెట్టాలని సీఎం ఆదేశించారన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌ను ఎక్కువగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సాంకేతికత సాయంతో పుణ్యక్షేత్రాల్లో ఎక్కువ మంది దర్శనాలు చేసుకోగలుగుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్‌లో 1000 వరకూ సేవలు అందుబాటులో ఉంచామని ప్రజలు వాట్సప్ గవర్నెన్స్ సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల కోసం 10 లక్షల వరకు దరఖాస్తులు అందాయని వాటిలో 6.5 లక్షల నుండి 7 లక్షల వరకు ధరఖాస్తులు అర్హత కలిగినవిగా అధికారులు గుర్తించారని మంత్రి పార్థసారథి తెలిపారు. పీఎంఎవై 2.0 పథకంలో భాగంగా ఇళ్లు లేని వారికి ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి పార్థసారథి తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా షేక్ చాన్ బాషా నియామకం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సూచనల మేరకు, యువజన విభాగం అధ్యక్షులు సుభాష్ యాదవ్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా షేక్ చాన్ భాషను నియమించారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం సంక్షేమం కొరకు , నెల్లూరు జిల్లాలోని బీసీ సంఘం విద్యార్థుల సమస్యలపై, బీసీ సంఘ యువకుల సమస్యలపై జిల్లా ఉపాధ్యక్షుడు పోరాడాల్సి ఉంటుందని అన్నారు. ఆయనకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని కష్టించి పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణాలు నిలబెడుతుంది

- జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు - ఘనంగా రామ్ చరణ్ జన్మదిన వేడుకలు - చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో 43వ సారి రక్తదానం చేసిన సుజయ్ బాబు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రక్తదానం ప్రమాదబారిన బాధితుల ప్రాణాలు నిలబెడుతుందని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గి శెట్టి సుజయ్ బాబు అన్నారు. శనివారం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని టీం రామ్ చరణ్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా హైదరాబాదు జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ వద్ద ఉన్న చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో సాయిధరమ్ తేజ్ సోదరుడు, హీరో వైష్ణవ తేజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. సుజయ్ బాబు 43వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుజయ్ బాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో రక్తదానం ఒక సామాజిక అవసరమని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపకుడు స్వామి నాయుడు, సీనియర్ మెగా అభిమాని లాలం చందు, టీమ్ రామ్ చరణ్ సభ్యులు సతీష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ప్రొద్దుటూరు గాంధీనగర్ లోని బి.సి.ప్రజా చైతన్య సమాఖ్య నందు ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా కవిసమ్మేళనం జరిగింది. ఈసందర్భంగా ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ప్రముఖ కవి జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భాషా భిన్నత్వాన్ని కవిత్వం ద్వారా ప్రదర్శించేలా, మృత భాషలుగా మారుతున్న భాషల్ని ప్రజల్లోకి పరివ్యాప్తం చేయడం ద్వారా పునరుజ్జీవింప చేయడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నెల్లూరు నుంచి విచ్చేసిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీ మోహన్ రాజు మాట్లాడుతూ సమాజ హితం కోరేది సాహిత్యం. అటువంటి సాహిత్యాన్ని అందించేది కవులు. కవులు ముందు చూపుతో సమాజ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తూ ఉంటారని వివరించారు. ఈకార్యక్రమంలో కవులు కొత్తపల్లి శ్రీను, బొర్రా రామాంజనేయులు, పల్లా రామారావు, కాశీవరపు వెంకటసుబ్బయ్య, కంభం పామిలేటి, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు నగర రూపురేఖలు మారుస్తాం : మంత్రి నారాయణ

- 13వ డివిజన్‌లో అత్యాధునిక పార్క్ ప్రారంభం - సింగపూర్ తరహాలో గ్రీన్ నెల్లూరు - పేదల కోసమే పార్కుల్లో ఏసీ ఫంక్షన్ హాళ్లు: మంత్రి నారాయణ - నెల్లూరులో అడ్వెంచర్ & వాటర్ స్పోర్ట్స్ పార్కులు - దోమలు లేని నగరమే లక్ష్యం - రూ. 850 కోట్లతో నెల్లూరు అభివృద్ధికి శ్రీకారం









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు సిటీలో 'పార్కుల పండగ' కొనసాగుతోంది.బలిజపాలెంలో 40 లక్షల రూపాయల వ్యయంతో అన్ని ఆధునిక హంగులతో సిద్ధమైన పార్కును మంత్రి నారాయణ జాతర వాతావరణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్కులో ఏర్పాటు చేసిన ఏసీ మినీ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన మంత్రి, ఒక చిన్నారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్కులో జిమ్ చేసి అందరినీ ఉల్లాసపరచడమే కాకుండా, చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేస్తూ వారితో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా లిమంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం బలిజపాలెం పార్కును అభివృద్ధి చేశామని, సిటీలో లక్ష్యంగా పెట్టుకున్న 47 పార్కుల్లో ఇప్పటికే 44 పూర్తి చేశామని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలు రూపాయి ఖర్చు లేకుండా పార్కుల్లోనే శుభకార్యాలు జరుపుకోవచ్చని, త్వరలోనే భారీ అడ్వెంచర్ మరియు వాటర్ స్పోర్ట్స్ పార్కులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. నెల్లూరును చండీగఢ్, సింగపూర్ తరహాలో గ్రీన్ సిటీగా మార్చడమే తన లక్ష్యమని, ఇందుకోసం 850 కోట్ల నిధులు కేటాయించామన్నారు. యూజీడీ పనులు పూర్తి చేసి నగరాన్ని దోమల రహితంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

బలిజపాలెంలో 50 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, మేయర్ సుజాత అశోక్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, కార్పొరేటర్ కర్తం ప్రతాప రెడ్డి, డివిజన్ క్లస్టర్ ఊటుకూరు చంద్ర, ప్రెసిడెంట్ కాయల తిరుపతి, అశ్విన్, టీడీపీ మహిళా నాయకురాళ్లు కపిర రేవతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సన్మానాలు











**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలోఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంజాన్ పండగ సందర్భంగా అసోసియేషన్‌లో ఉండేటటువంటి ముస్లిం సభ్యులందరినీ శాలువాలతో సత్కరించడమైనది. ఈ సమావేశంలో ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామస్యానికి దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ యొక్క రంజాన్ మాసములో ఉపవాసాలతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు దానధర్మాలు కూడా ఈ మాసంలో ఎక్కువగా చేస్తారు. ఈ సమావేశంలో కార్యదర్శి, శానంపూడి సుబ్బరాయుడు, ట్రెజరర్ సితారి రత్నయ్య, గౌరవాధ్యక్షులు బిరదవోలు రామ్మోహన్ రెడ్డి, 203 డిస్ట్రిక్ గవర్నర్ నలుబోలు బలరామయ్య నాయుడు, డిప్యూటీ గవర్నర్ జీవీ కృష్ణయ్య, వీరిశెట్టి హజరత్ బాబు, యు గోవర్ధన్, పత్తిపాటి రమణయ్య, మాగంటి ప్రసాద్ నాయుడు, బెల్లం చెంచయ్య నాయుడు, సన్మాన గ్రహీతలు షేక్ నసీర్ అహ్మద్, షేక్ మొహమ్మద్ రఫీ, షేక్ రహమత్ భాష, షేక్ అబ్దుల్ ఖాదర్, షేక్ బాదుల్లా, షేక్ నిజాముద్దీన్, ఇనుకొండ సోను, షేక్ మస్తాన్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

## - వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ





**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ. 2,39,875/-, అన్నదాన విరాళాల ద్వారా రూ. 84,872/-లు, కేశఖండన ద్వారా రూ. 6,760/-, తులాభారం ద్వారా రూ. 550/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ. 22,095/-మొత్తం రూ. 3,51,147/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది.

అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసా దం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్ర మంలో పాల్గొని, స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో దేవస్థాన చైర్మన్ మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, ధర్మకర్తలు, వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ ఇతర స్వచ్ఛంద సేవకులు, గ్రామస్థులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి నంది అవార్డు గ్రహీత అబ్బులును సత్కరించిన పద్మశ్రీ మంద కృష్ణమాదిగ

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, (రాజధాని వార్తలు):** ఈరోజు ఒక శుభకార్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మాదిగ ఉద్యోగ ఆధ్వర్యంలో అనేక మార్షల్ ఆర్ట్స్ క్రీడారంగాల పోటీలలో పాల్గొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు తాతపూడి అబ్బులును జాతీయ మాదిగ ఉద్యమ నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ ఆల్ విభాగాలలో ప్రతిభ కలిగిన ఒక మాదిగ ఉద్యోగిగా ఉండడం చాలా సంతోషకరమైన విషయమని కృష్ణ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జాతీయ నాయకులు ముమ్మడివరపు చిన్న సుబ్బారావు ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు యు.వెంకట్రావు, ఎం ఈ ఎఫ్ ప్రధాన కార్యదర్శి కుడెల్లి సురేష్, ఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు రాయి రాంబాబు, ట్రెజరర్ దొరబాబు వంగలపూడి బాబురావు బాబు, చంద్రమల్ల సుధాకర్ తదితర ఎంఏఎఫ్, ఎంఆర్పిఎస్. నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకై పటిష్టమైన చర్యలు : ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్





**ఆలమూరు, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పి రాహుల్ మీనా వారి ఉత్తర్వుల మేరకు, కొత్తపేట డి.ఎస్.పి సుంకర మురళీ మోహన్ ఉత్తర్వుల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగముగా వాడపల్లి శ్రీ వెంకటే శ్వర స్వామి దర్శనమునకు వచ్చే భక్తులకు రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ మరియు ఆత్రేయపురం ఎస్సై రాము మరియు సిబ్బంది హెల్మెట్‌ల వినియోగంపై అవగాహన కల్పిం చారు. అదేవిధముగా హెల్మెట్‌లు లేని సుమారు 50 మంది వాహన దారులచే వాడపల్లి గ్రామానికి అప్పటికప్పుడు హెల్మెట్ లను రప్పించి, వాహనదారులచే కొనుగోలు చేయించడం జరిగింది. ప్రస్తుతం కొత్త చట్టాల ప్రకారం శిక్షలు విధించడం జరుగుతుందని వాహనదారులను పోలీస్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, అదే విధముగా హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని, తమ కోసం ఇంటి వద్ద భార్య, పిల్లలు తల్లితండ్రులు ఎదురుచూస్తూ ఉంటారనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని వాహనదారులకు సీఐ విద్యా సాగర్, ఎస్సై ఎస్ రాము సూచించారు.

# కావలి అమృత్ పథకం పనులకు వేగం... ఏప్రిల్ నాటికి పూర్తి లక్ష్యం



**కావలి, (రాజధాని వార్తలు):** పట్టణంలో అమృత్ పథకం కింద చేప ట్టిన త్రాగునీటి పనులకు మళ్లీ వేగం వచ్చింది. 2017లో కావలి ప్రజల త్రాగునీటి అవసరాల తీర్చేందుకు ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టగా, త్రాగునీటి కోసం 59.30 కోట్లు, మురుగునీటి శుద్ధి పనుల కోసం 29.11 కోట్లు కేటాయించారు. మొత్తం 88.41 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా అదనంగా 7,350 గృహాలకు త్రాగునీరు అందించేందుకు 19.125 కిలోమీటర్ల పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నారు. 2018 జనవరి 8న నారా లోకేష్ చేతుల మీదుగా ఈ పనులకు గుర్తుగా పైలాన్‌ను ఆవిష్కరించగా, 2020 ఏప్రిల్ 10న అప్పటి స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో దాన్ని కూల్చివేశారని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ ఆరోపించారు. అలాగే 2019 నుంచి 2024 వరకు పనులు మందగించాయని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మళ్లీ వేగం పుంజుకున్నాయని తెలిపారు. ఇటీవల జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌లతో సమీక్ష నిర్వహించి పనుల పురోగతిని పరిశీలించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి ఈ ప్రాజెక్ట్ పూర్తిచేసి, పూర్తి స్థాయిలో త్రాగునీరు అందుతుందన్నారు.

# వెటరన్ రన్నర్ రామ సుబ్బమ్మకు విపిఆర్ దంపతుల సన్మానం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కావలికి చెందిన 80 ఏళ్ల బామ్మ, వెటరన్ రన్నర్ రామ సుబ్బమ్మను నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ఘనంగా సన్మానించారు. ఆదివారం నెల్లూరులోని విపిఆర్ నివాసానికి చేరుకున్న ఆమెను విపిఆర్ దంపతులు ఆప్యాయంగా పలకరించారు.

ఈ సందర్భంగా ఆమె జాతీయ స్థాయిలో సాధించిన పథకాలు చూసి వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ వయసులో జాతీయ స్థాయిలో 32 స్వర్ణ, 14 సిల్వర్, 3 బ్రాంజ్ పథకాలు సాధించడం గొప్ప విషయమని చెప్పారు. ఇలాంటివారు ఎంతో మందికి ఆదర్శమని అన్నారు. సందర్భంగా రామ సుబ్బమ్మ తనకు ప్రభుత్వం తరఫున ఇల్లు కేటాయించేలా చూడాలని ఎంపీ దంపతులకు విజ్ఞప్తి చేయగా వారు తప్పకుండా ఇల్లు కేటాయించేలా ప్రయత్నిస్తామని వెల్లడించారు. కార్యక్ర మంలో రామ సుబ్బమ్మ కుమారులు మహేష్, కుమార్తె జయ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వడ్లమూరులో 108 మంది మహిళలచే బోనాలతో భారీ ఊరేగింపు

## - వందలాది సంఖ్యలో పాల్గొన్న మహిళలు, భక్తులు

## - శ్రీ విజయదుర్గా అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానం వార్షికోత్సవంలో భాగంగా ఈ నెల 20 నుండి 22వ తేది వరకు పలు భక్తి కార్యక్రమాలు ఆలయ కమిటి నిర్వాహకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నాయి. దీనిలో భాగంగా శనివారం ఉదయం 5 గంటల నుండి 108 మంది మహిళలచే అమ్మవారికి 108 బోనాలతో గ్రామంలో భారీ ఊరేగింపుగా వెళ్ళి వచ్చి అమ్మవార్కి అష్టోత్తర శత ఘటాభిషేకంతో నివేదనలు, నవదుర్గ హటరీమం, కుంకుమ పూజలు, అత్యంత వైభవంగా నిర్వహించారు.

దీనిలో భాగంగా రాత్రి 7గంటల నుండి రాయ భూపాలపట్నం వారి ఆధ్వర్యంలో నిమ్మలపూడి విష్ణుమూర్తిచే భగవద్గీత పారాయణ కార్యక్రమం నిర్వహించబడునని, 22వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి చండీహెరామం. అనంతరం 11 గంటల నుండి ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ, రాత్రి 8 గంటల నుండి ప్రవచన డేసరి షి. శేషగిరిచే ప్రవచన యజ్ఞం నిర్వహించబడునని ఆలయ కమిటీ నిర్వాహ కులు తెలిపారు. ఆదివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానం స్వీకరించవలసినదిగా వారు కోరారు.

# పడారుపల్లిలో జాతరను తలపించిన అభివృద్ధి కార్యక్రమాలు

## - వేలాదిమంది సమక్షంలో ప్రారంభోత్సవం - 240 చోట్ల

## కూటమి నేతలే ముఖ్య అతిధులు, ప్రజలే ప్రారంభకులు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్, పడారుపల్లిలో 27 కోట్ల రూపాయలతో 240 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నగర మేయర్ దేవరకొండ సుజాత, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, బీజేపీ నాయకులు మండ్ల ఈశ్వరయ్య, జనసేన నగర అధ్యక్షులు దుగిశెట్టి సుజయ్ బాబు, జనసేన నాయకులు సుందరరామి రెడ్డి, నూనె మల్లికార్జున యాదవ్, గుణకుల కిషోర్‌లు. ఎవ్వరి చెయ్యి లేకుండా స్వశక్తితో పైకి వచ్చిన వ్యక్తి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి కూడా చేయూతతో తోడుగా నేను ఉంటా. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు రావాలంటే నాకు చాలా ఇష్టం. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆమంచర్ల గ్రామం MSME పార్కులో మంచి పరిశ్రమ త్వరలో రాబోతుంది. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 2 సంవత్సరాలు పూర్తికాకముందే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న మరియు టెండర్లుపిలిచి, ప్రారంభం కావలసిన అభివృద్ధి పనుల విలువ 614 కోట్ల రూపాయలు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ విధానాలతో రాష్ట్రం ఆర్థికంగా దివాళాతీసినా, తన అపార పరిపాలన అనుభవంతో ఈ వయసులో కూడా రాష్ట్ర ప్రజలకోసం ఎంతో కష్టం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజలందరి ఆశీస్సులు ఉండాలి. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జులు, కో క్లస్టర్ ఇంఛార్జులు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## పశ్చిమాసియా సంక్షోభంలో మహాపరాధులు

'మానవ వ్యవహారాలలో దుష్టశక్తుల పాత్రపై మీరు మరి కొంచెం ఎక్కువగా ఆలోచించాలి...' ఇటీవల కీర్తిశేషుడు అయిన ప్రముఖ సామాజిక శావేత్త ఆంద్రే బెటీల్ ఒక వ్యక్తిగత లేఖలో నాకు అలా సూచించారు. నేను నా రచనా వ్యాసంగంలో గాంధీ లాంటి సజ్జనులు, సత్ సంకల్పుల మీదనే దృష్టిని కేంద్రీకరిస్తున్నానని ఆయన భావించారు. అయితే సజ్జనుల కంటే ఎక్కువగా చరిత్రను దుష్టస్వభావులే సృష్టిస్తున్నారు, నిర్మూలిస్తున్నారు. ఇది నిజం. పశ్చిమాసియాలో ప్రస్తుత యుద్ధం ప్రజ్వరిల్లినప్పుడు ప్రొఫెసర్ బెటీల్ సూచన నాకు జ్ఞప్తికి వచ్చింది. ఈ యుద్ధంలో అమెరికా, ఇజ్రాయెల్ కలిసి కట్టుగా ఇరాన్‌పై పోరాడుతున్నాయి. ఈ వినాశనకర ఘర్షణకు ప్రధాన కారకులైన ఆ మూడు దేశాల నాయకుల వ్యక్తిత్వాలను యుద్ధం ఎలా సువ్యక్తం చేసిందో నిశితంగా పరిశీలించడం చాలా ముఖ్యం. తొలుత, యుద్ధం తొలిరోజునే మరణించిన ఇరాన్ అధినేత అయతొల్లా ఖమేనీ విషయాన్ని చూద్దాం. బాంబుల వర్షం కురుస్తున్నా సురక్షిత ప్రదేశానికి వెళ్లడానికి ఖమేనీ నిరాకరించాడు. ఉద్దేశపూర్వకంగా మరణాన్ని ఆహ్వానించాడు. తన అంతిమ రోజుల్లో ఖమేనీ ప్రదర్శించిన ధైర్యం ఆయన నైతిక ఉన్నతికి తార్కాణం. ఈ కారణంగా ఖమేనీని సామ్రాజ్యవాద వ్యతిరేక యోధుడుగా వామపక్ష మేధావులు కొంతమంది కీర్తిస్తున్నారు. ఖమేనీ వీరోచితంగా మరణించాడు, సందేహం లేదు. అయితే ఇది, ఆయన సజీవుడుగా ఉన్నప్పుడు తన అపార అధికారాలను ఏ విధంగా ఉపయోగించారు అన్న వాస్తవాన్ని అస్పష్టపరచకూడదు. ఇరాన్ సర్వాధినేతగా ఖమేనీ ముందు మూడు మార్గాలు ఉన్నాయి. అవి, తన ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలకు ప్రతిస్పందించి, రాజకీయ ప్రక్రియల నుంచి మతాచార్యులను ఉపసంహరించి, స్వేచ్ఛాయుత సమాజాన్ని అభివృద్ధిపరచడం. మహిళలపై విధించిన అన్ని ఆంక్షలను తొలగించి దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ జీవితంలో వారిని పూర్తిగా భాగస్వాములను చేసి ఉండవలిసింది. ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా తదితర గల్ఫ్ దేశాలకు ఉన్నట్టుగానే ఇరాన్‌కు అపార చమురు నిక్షేపాలు ఉన్నాయి. ఆ దేశాలలో లేని విధంగా ఇరాన్‌లో విద్యాధికులు అధికంగా ఉన్నారు. 1979 ఇస్లామిక్ విప్లవానికి ముందు కాలంలో ఇరానియన్ మహిళలు విద్యారంగంలోనూ, వివిధ వృత్తులలోను కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ఉండేవారు. గల్ఫ్ దేశాలకు లేని సమున్నత సాంస్కృతిక చరిత్ర ఇరాన్‌కు ఉన్నది. పురాతన నాగరికతకు నెలవైన ఇరాన్ నుంచి చాలామంది సుప్రసిద్ధ తాత్వికులు, మహాకవులు, సంగీతవేత్తలు ప్రభవించారు. సంపద్వంతమైన స్వావలంబన ఇరాన్‌ను నిర్మించేందుకు ఆ సముదాత్త చరిత్రను ఖమేనీ ఉపయోగించుకుని ఉండవల్సింది. అధికారంలో ఉన్న సుదీర్ఘకాలంలో ఆర్థికాభివృద్ధితో పాటు ప్రజాస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఖమేనీ కృషి చేసి ఉండవల్సింది. లేదూ, సింగపూర్ తరహాలో ప్రజాస్వామ్య పురోగతిని ఉపేక్షించి ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యమిచ్చి ఉండవలిసింది. అయితే ఈ రెండు మార్గాలకు భిన్నంగా ఖమేనీ పాలన మూడో మార్గాన్ని అనుసరించింది. స్వదేశంలో ప్రజలపై తీవ్ర అణచివేత విధానాలను అమలుపరిచింది. వైదేశిక నీతిలో విస్తరణవాదానికి ప్రాధాన్యమిచ్చింది. లెబనాన్, యెమెన్‌లో తనకు అనుకూలంగా ఉండే సాయుధ బృందాలను ప్రోత్సహించింది. సిరియాలో అస్సాద్ క్రూర పాలనకు మద్దతునిచ్చింది. తద్వారా ఆ దేశాలు అతలాకుతలమవడంలో కీలక పాత్ర వహించింది. మరీ ముఖ్యంగా ఖమేనీ నేతృత్వంలో ఇరాన్ దురహంకారపూరితంగా ఇస్లామిక్ ప్రపంచానికి తననుతాను నాయకుడుగా నిర్దేశించుకున్నది. యూదు రాజ్యమైన ఇజ్రాయెల్ పట్ల వ్యతిరేకతను ప్రదర్శించింది. ఇజ్రాయెల్‌ను సుదీర్ఘకాలంగా పరిపాలిస్తున్న బెంజమిన్ నెతన్యాహు సైతం ఖమేనీ వలే మత తీవ్రవాది. ఎటువంటి దయాదాక్షిణ్యాలు లేకుండా వ్యవహరించే వ్యక్తి. కుటుంబ నేపథ్యమే నెతన్యాహును యూదు మత తీవ్రవాదిగా మార్చింది. తండ్రి కరడుగట్టిన మితవాద యూదు చరిత్రకారుడు. సైనికాధికారిగా ఉన్న సోదరుడు 1976లో ఉగ్రవాదుల చెర నుంచి ఇజ్రాయెలీలను విడిపించడంలో ప్రాణాలు కోల్పోయిన వీరుడు. ప్రధానమంత్రిగా నెతన్యాహు, పాలస్తీనియన్లకు స్వతంత్ర దేశం ఏర్పాటును ఎటువంటి మినహాయింపులు లేకుండా వ్యతిరేకిస్తూ వస్తున్నారు. పాలస్తీనియన్ అథారిటీ పట్ల అతడి అణువణువులో అపార ద్వేషమున్నది. ఆ సంస్థ ప్రాబల్యాన్ని తగ్గించేందుకు ఒక దశలో హమాస్‌కు సైతం అతడు మద్దతునిచ్చాడు. అక్టోబర్ 2023లో ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి నెతన్యాహు చాలా పైశాచికంగా ప్రతిస్పందించాడు. ఇజ్రాయెల్ సైన్యం గాజాలో 75 వేల మందికి పైగా పౌరులను హతమార్చింది. లక్షలాది ఇజ్రాయెలీలను నిరాశ్రయులను చేసింది. ఈ చర్యలకుగాను అంతర్జాతీయ నేర విచారణ న్యాయస్థానం నెతన్యాహుపై యుద్ధ నేరస్థుడుగా అభియోగం మోపింది. నిజానికి అతడిని ఆ విధంగానే పరిగణించి తీరాలి. నెతన్యాహు, ఆయన కుటుంబ సభ్యులపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అధికారంలో కొనసాగాలంటే వాటి అడ్డు తొలగించుకోవాలి. అందుకే ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రేరేపించి, కొనసాగిస్తున్నాడని నెతన్యాహును పలువురు నిందిస్తున్నారు. పశ్చిమాసియా యుద్ధంలో మూడో ప్రధాన వ్యక్తి డోనాల్డ్ ట్రంప్ విషయమేమిటి? అధికార లాలసే ఈయననూ నడిపిస్తున్నది. క్రైస్తవ ధర్మాన్ని పరిపూర్ణంగా అనుసరించే వ్యక్తినని ట్రంప్ చెప్పుకుంటాడు. అయితే ఆ ధర్మం నిర్దేశించిన దివ్య ప్రవర్తనా నియమావళిని ఈ మహాశయుడు పాటించడు. ఈ శతాబ్ది మొదటి దశకంలో డెమొక్రాటిక్ పార్టీ సభ్యుడుగా ఉన్న ట్రంప్ ఆ తరువాత 2016లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికయ్యాడు.

# బీజేపీలో చేరిన ప్రముఖ వ్యాపారవేత్త ఎం.వి.ఆర్





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** అనకాపల్లి జిల్లాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) మంగళవారం విశాఖ బీజేపీ పార్టీ కార్యాలయం లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ వెంకటేశ్వర కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఆర్ తో పాటు సుమారు 100 మంది పైగా అనుచరులు, స్థానిక సర్పంచులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ విధానాలు మరియు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం పట్ల ఆకర్షితులై ప్రజల సేవలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో బీజేపీలో చేరినట్లు ఎం.వి.ఆర్ తెలిపారు. ఈ సందర్భంగా పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అనకాపల్లి ప్రాంతంలో పార్టీని అన్ని స్థాయిల్లో బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు. కులమతాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ, రానున్న రోజుల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమని పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముదుర్తి సర్పంచ్ కడిమి వెంకట్, బంగారం మెట్ట నానాజీ, గంటా సూరిబాబు, నర్సీపట్నం జానకి, గాలి శ్రీను, గైపూరు రాజు, పోలవరపు లోకేష్ అధిక సంఖ్యలో ఎం వి ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# నీటిని బాధ్యతాయుతంగా వినియోగించండి

### - ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ పిలుపు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** వేసవి కాలంలో ప్రజలు నీటిని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే నగర పరిపాలనకు సహకరించాలని ప్రపంచ జల దినోత్సవం - 2026 సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ వివరిస్తూ ప్రస్తుతం విశాఖపట్నం నగరా నికి రోజుకు సుమారు 400 మిలియన్ లీటర్ల (ఎంఎల్‌డి) నీటి అవసరం ఉండగా, 2047 నాటికి ఇది సుమారు 726 ఎంఎల్ డికు పెరుగుతుందని తెలిపారు. విశాఖపట్నం వేగంగా పారి శ్రామిక మరియు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేప థ్యంలో భవిష్యత్తులో నీటి అవసరం గణనీయంగా పెరుగుతుం దని పేర్కొన్నారు. నగరానికి దీర్ఘకాలిక నీటి భద్రతను కల్పించేందుకు జీవీఎంసీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎస్‌సి), సింగపూర్ వాటర్ సెంటర్, పియుబి సింగపూర్, ఐఎస్ఎఫ్ ఆస్ట్రేలియా వంటి అంతర్జాతీయ సంస్థల సాంకేతిక సహకారంతో సమగ్ర వాటర్ సెక్యూరిటీ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రణాళిక ద్వారా ప్రస్తుత నీటి వనరులను శాస్త్రీయంగా అంచనా వేసి, భవిష్యత్తు అవసరాలను తీర్చడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ ప్రణాళికలో నీటి సంరక్షణ, వాడిన నీటి శుద్ధి & పునర్వినియోగం, భూగర్భ జలాల సంరక్షణ, ఆధునిక సాంకేతికతల ద్వారా నాన్-రెవెన్యూ వాటర్ తగ్గింపు మరియు నీటి పంపిణీ వ్యవస్థ మెరుగుదల వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జీవీఎంసీ "డ్రింక్ ఫ్రం ట్యాప్ (డిఎఫ్‌టి)" కార్యక్రమాన్ని అమలు చేస్తూ గృహాలకు 24 గంటల సురక్షిత తాగునీరు అందించడానికి చర్యలు తీసుకుంటోందని, ఇది కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 మిషన్‌కు అనుగుణంగా అమలవుతోందన్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా రాజూణూ సిస్టమ్స్ మరియు ఆటోమేటెడ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ (డబ్ల్యూటిపిఎస్) ద్వారా నీటి నాణ్యత మరియు సరఫరాను పర్యవేక్షిస్తున్నామన్నారు. నీటి నాణ్యతను నిర్ధారించేందుకు మొబైల్ టెస్టింగ్ ల్యాబ్‌ల ద్వారా నీటి నమూనాలను శుద్ధికి ముందు మరియు తర్వాత రియల్ టైమ్‌లో పరీక్షిస్తున్నామన్నారు. అలాగే 15వ ఆర్థిక సంఘం మరియు అమృత్ 2.0 కింద 10 నీటి వనరుల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయి, ఇవి భూగర్భ జలాల నిల్వను పెంచడంతో పాటు నగర అందాన్ని మెరుగుపరుస్తాయన్నారు. ఈ సంవత్సరపు థీమ్ "నీరు మరియు లింగ సమానత్వం"గా ఉండగా, గృహ స్థాయి నుండి నగర స్థాయి వరకు నీటి నిర్వహణలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కమిషనర్ తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం అభినందనీయం

### - జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య







**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజల ఆరోగ్య రక్షణ దిశగా పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని, పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి పార్క్ అసోసియేషన్లు, నివాసిత సంక్షేమ సంఘాలు వారిని గౌరవప్రదంగా సన్మానించ డం అభినందనీయమని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన తూర్పు జోన్ 21వ వార్డు చిన్న వాల్తేర్‌లో ఓల్డ్ సిబిఐ రోడ్డులో ఉన్న పార్కు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జీవీఎంసీ 21వ వార్డులో విధులు నిర్వహి స్తున్న 21 మంది పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి తూర్పు జోనల్ కమిషనర్ శివ ప్రసాద్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జివిఎంసి అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిత్యం చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని, వారి సేవలను గుర్తించి పార్కు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కార్మికులను సన్మానించడం అభినందనీయమని, నిరంతరం ప్రజాసేవలో నిత్యం రోడ్లు, కాలువలు, పరిశుభ్ర పరచుతూ నగర స్వచ్ఛతకు, పరిశుభ్రతకు, సుందరీకరణకు పారిశుద్ధ్య కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా నేతాజీ నగర్ వీధిలో ఉన్న గార్బేజ్ వల్నరబుల్ ప్రదేశాలను గుర్తించి పారిశుద్ధ్య కార్మికులు ఆ ప్రాంతాలలో వ్యర్థాలు పడకుండా చేసిన, ప్రజలకు అవగాహనపరిచి పరిశుభ్ర పరుస్తున్న కృషిని పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గుర్తించి కార్మికులను అభినందించారని, స్వచ్ఛ సర్వేక్షణకు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో పారిశుద్ధ్య కార్మికులు పాత్ర ఎనలేనిదని ప్రశంసించుకోవలసిన అవసరం ఉందన్నారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన పార్క్ అసోసియేషన్ సభ్యులకు అదనపు కమిషనర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం విశాఖ నగరం ఉత్తమ పరిశుభ్రత నగర స్థాయిని పొందుతుందని, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ యంత్రాంగం పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ, మార్గదర్శకాలను ఆదేశిస్తూ నగరాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. అలాగే ఈ సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షణలో ప్రథమ స్థానం పొందేందుకు పారిశుద్ధ్య కార్మికుల సేవలతో, ప్రజల సహాయముతో జీవీఎంసీ యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. పార్కు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కార్మికుల సేవలను గుర్తించి ముందుకు వచ్చి వారిని సన్మానించారని, నగర ప్రజలు పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి వ్యర్థాలను ఇంటి వద్ద వేరు చేసి అందించాలని సూచించారు. ఆ దిశగా పార్కు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

అలాగే విశాఖ నగర పరిశుభ్రత, సుందరీ కరణ, అభివృద్ధి దృష్ట్యా నివాసితులు రోడ్లపై కాలువలలో బహి రంగ ప్రదేశాల్లో వ్యర్థాలు పడవేయకుండా నిత్యం వ్యర్థాలను వేరు చేసి జీవీఎంసీ వాహనాలకు అందించి విశాఖ నగర అభివృ ద్ధికి సహకరించాలని అదనపు కమిషనర్ కోరారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల కొరకు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి పారిశుద్ధ్య కార్మికులకు పలు వైద్య పరీక్షలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో తూర్పు జోన్ సహాయక వైద్యాధికారి బి. ప్రసాదరావు, పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆనందరావు, కార్యదర్శి జ్యోతి, సభ్యులు సురేష్ బాబు, కాలనీ వాసులు తోపాటు సానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయం కార్యదర్శిలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాగబాబుకు మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో మూడు పతకాలు




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** హర్యాన రాష్ట్రం చండీగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సెక్టార్లో ఈనెల 20, 21 తేదీల్లో జరిగిన "నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ ఓపెన్ ఛాంపియన్షిప్-7" లో సామర్లకో టకు చెందిన యాతం నాగబాబు మూడు విభాగాల్లో పతకాలు సాధించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్‌లో రన్నింగ్ చాంపియన్షిప్ పోటీల్లో 400 మీటర్లలో ప్రథమ స్థానం, 800 మీటర్ల రన్నింగ్‌లో ప్రథమ స్థానం 1500 మీటర్ల రన్నింగ్‌లో తృతీయ స్థానాన్ని సాధించి రెండు బంగారు పతకాలు ఒక కాంశ్య పథకాన్ని సాధించినట్లు తెలిపారు. భీమవరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఉప మలేరియా అధికారిగా యాతం నాగబాబు ఉద్యోగ విధులు నిర్వహి స్తున్నారు. వరుసగా మాస్టర్స్ అతలటిక్ పోటీల్లో విజయాలు సాధిస్తూ వస్తున్న నాగబాబుకు పలువురు అభినందనలు తెలిపారు.

# రోడ్ల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** లక్షలాది రూపాయలు హెచ్చించి కూటమి ప్రభుత్వం నిర్మిస్తున్న సిమ్మెంట్, తారురోడ్లు పనులు నాణ్యతగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ అన్నారు. సామర్లకోట మండలం పి వేమవరం గ్రామంలో రూ. 80 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్ పనులను, రూ. 35 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఉండూరు సెంటర్ నుండి పి వేమవరం గ్రామం వరకు నిర్మిస్తున్న తారు రోడ్డు పనులను, గ్రామంలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. నాణ్యతలో రాజీ లేకుండా పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ జేఈ రత్నం, మండల టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి శ్రీరాములు, కూటమి నాయకులు ముసిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లలో వేగం పెంచాలి : డిప్యూటీ ఎంపీడీవో



**కరప, (రాజధాని వార్తలు):** గ్రామ పంచాయతీలో పన్నుల వసూళ్లలో వేగం పెంచడంతో పాటు ఆన్లైన్ చెల్లింపులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు సూచించారు. కరప మండలం గురజనాపల్లి పంచాయతీ ఇంటి పన్నుల వసూళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామంలో పన్నుల వసూళ్ల ప్రగతిని పరిశీలించారు. లక్ష్యాలకు అనుగుణంగా 100 శాతం వసూళ్లు జరగాలని, పెండింగ్ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి ఆదేశించారు. ముఖ్యంగా ఆన్లైన్ ద్వారా పన్నులు చెల్లించే విధానం గురించి ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని, డిజిటల్ చెల్లింపులు చేయడం వల్ల పారదర్శకత పెరగడంతో పాటు ప్రజలకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. గ్రామస్థులకు డిజిటల్ లావాదేవీలపై నమ్మకం కల్పించి, నగదు రహిత చెల్లింపులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభాస్ ప్రశంసలతో బైకర్ ట్రైలర్‌కు భారీ బూస్ట్..!



రెబల్ స్టార్ ప్రభాస్ తాజాగా శర్వానంద్ నటిస్తున్న బైకర్ సినిమా ట్రైలర్‌పై ప్రశంసలు కురిపించడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. స్పోర్ట్స్ మరియు ఫ్యామిలీ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా ట్రైలర్ ఇటీవల థియేటర్లలో విడుదలై, ఆ తర్వాత ఆన్‌లైన్‌లో కూడా వచ్చింది. విడుదలైన కొద్దిసేపట్లోనే ట్రైలర్ మంచి స్పందనను అందుకుంది. ప్రభాస్ ఈ ట్రైలర్‌ను చూసి సోషల్ మీడియాలో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ట్రైలర్ చాలా ఆసక్తికరంగా ఉందని, మంచి ఫీల్ ఇచ్చిందని ఆయన తెలిపారు. అలాగే శర్వానంద్, యూవీ క్రియేషన్స్ మరియు మొత్తం టీమ్‌కు శుభాకాంక్షలు చెప్పారు. ఏప్రిల్ 3న విడుదల కానున్న ఈ సినిమా పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకున్నారు. ప్రభాస్ వంటి స్టార్ హీరో నుంచి వచ్చిన ఈ సపోర్ట్ సినిమాకు మరింత హైప్ తీసుకొచ్చింది. ప్రేక్షకులు కూడా ఈ ట్రైలర్‌ను బాగా మెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ఇందులో ఉన్న ఎమోషన్స్, యాక్షన్ సీన్స్.. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. విజువల్స్ కూడా చాలా రిచ్‌గా కనిపిస్తున్నాయి. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ట్రైలర్‌కు మరింత ఎనర్జీ ఇచ్చింది. ఈ సినిమాలో శర్వానంద్ ఒక బైక్ రేసర్ పాత్రలో కనిపిస్తున్నారు. ఇప్పటివరకు ఆయన చేసిన పాత్రలతో పోలిస్తే ఇది చాలా కొత్తగా ఉంది. ఈ పాత్రలో ఆయన ఎనర్జీ మరియు ఇంటెన్స్ లుక్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ సినిమాను యాక్షన్‌తో పాటు ఎమోషన్స్ కలిపి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. సీనియర్ నటుడు రాజశేఖర్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయన పాత్ర కథలో ముఖ్యమైన ఎమోషనల్ ఎలిమెంట్‌గా ఉండనుంది. హీరోయిన్‌గా మాళవిక నాయర్ నటిస్తోంది. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ప్రభాస్ ప్రశంసలతో ఈ అంచనాలు మరింత పెరిగాయి. బైకర్ సినిమా ఏప్రిల్ 3న థియేటర్లలో విడుదల కానుంది. ప్రేక్షకులు ఈ సినిమాను పెద్ద ఎత్తున ఎదురుచూస్తున్నారు.

# రాశి తెలివైన ప్లాన్.. మరి శ్రీలీల సంగతేంటి?



టాలీవుడ్‌లో గ్లామర్ స్టార్ హీరోయిన్ల పరిస్థితిపై ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ఒకప్పుడు వరుస ఆఫర్లతో బిజీగా ఉన్న కొంతమంది హీరోయిన్లు ఇప్పుడు ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద విజయాలు సాధించలేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా యంగ్ బ్యూటీలు శ్రీలీల, రాశి ఖన్నా వంటి హీరోయిన్ల కెరీర్‌పై ఆ చర్చ మరింత ఎక్కువగా జరుగుతోంది. ఇప్పటికే యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించిన శ్రీలీల ఇటీవల భారీ ప్రాజెక్టుల్లో నటించినప్పటికీ, అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. పవన్ కళ్యాణ్‌తో కలిసి ఇటీ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాపై భారీ అంచనాలు ఉండగా, ఆశించిన రేంజ్‌లో రాణించలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో శ్రీలీల కెరీర్ ప్లాన్‌పై ఇప్పుడు ఇండస్ట్రీలో కొత్త డౌట్స్ వినిపిస్తున్నాయి. మరోవైపు రాశి ఖన్నా పరిస్థితి కూడా అంత భిన్నంగా లేదు. ఆమె నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. అయితే, రాశి మాత్రం పరిస్థితిని అర్థం చేసుకుని ముందుగానే తెలివైన ప్లాన్‌ను రెడీ చేసుకున్నట్లు కనిపిస్తోంది. సినిమాల్లో అవకాశాలు తగ్గుతున్న వేళ, ఆమె ఓటీటీ ప్లాట్ ఫామ్స్ వైపు అడుగులు వేసింది. వెబ్ సిరీస్‌లు, డిజిటల్ కంటెంట్ ద్వారా కొత్త ప్రేక్షకులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. ఆ ప్లాన్ రాశి ఖన్నాకు కొంతవరకు ప్లస్ అయిందని చెప్పాలి. ఓటీటీ ప్రాజెక్టులు ఆమెకు కొత్త ఇమేజ్ ను తీసుకువచ్చాయి. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటిగా తన టాలెంట్ చూపించడానికి ఆ ప్లాన్ సహాయపడుతుంది. కానీ శ్రీలీల మాత్రం ఇంకా అలాంటి ఆప్షనల్ ప్లాన్ వేసుకున్నట్లు కనిపించడం లేదు. ప్రస్తుతం ఆమె థియేట్రికల్ సినిమాలపైనే ఆధారపడుతున్నట్టు తెలుస్తోంది. ఇది ఒకవైపు రిస్క్ గా మారే అవకాశం ఉందని సినీ ప్రియులు ఇప్పుడు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే వరుసగా సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోతే, హీరోయిన్లకు అవకాశాలు తగ్గే ప్రమాదం ఉంటుంది.

ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే మార్పులకు తగినట్టు అడుగులు వేయాల్సిందే. గతంలో అనేకమంది హీరో యిన్లు కూడా ఇలాంటి పొజిషన్ ను ఎదుర్కొని, వెబ్ సిరీస్‌లు లేదా ఇతర భాషల్లో సినిమాలు చేస్తూ తిరిగి బిజీ అయ్యారు. రాశి కూడా అదే ప్లాన్‌తో ముందుకు వెళ్లడం ఆమెకు హెల్ప్ అవుతుంది ఇప్పుడు ప్రశ్న ఏంటంటే.. శ్రీలీల కూడా అలాగే చేస్తుందా? లేక థియేట్రికల్ సినిమాల ద్వారానే తిరిగి సక్సెస్ ట్రాక్‌లోకి వస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఆమె టాలెంట్, డ్యాన్స్ స్కిల్స్ దృష్ట్యా మంచి అవకాశాలు ఇంకా రావచ్చు. అయితే వాటిని ఎలా యూజ్ చేసుకుంటుందన్నదే ఆమె ఫ్యూచర్‌ను నిర్ణయించనుంది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి శ్రీలీల డిసిషన్స్‌పై నిలిచింది.


# బాలీవుడ్ స్టార్‌తో వంశీ పైడిపల్లి ముహూర్తం ఫిక్స్!



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి వారసుడు తర్వాత ఖాళీగా ఉంటోన్న సంగతి తెలిసిందే. స్టార్ హీరోలంతా బిజీగా ఉండటంతో హిట్ సినిమాలున్నా ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఎట్టకేలకు బాలీవుడ్ అగ్ర హీరో సల్మాన్ ఖాన్‌తో ఓ ప్రాజెక్ట్ సెట్ అవుతున్నట్లు వార్తలొస్తున్నాయి. తాజాగా అదంతా నిజమేనని తేలింది. ఇప్పటికే ఇద్దరి మధ్య స్టోరీ లాక్ అయింది. ఆ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత దిల్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్మించడానికి ముందుకొస్తున్నారు. దీంతో టాలీవుడ్, బాలీవుడ్ వర్గాల్లో ఈ కాంబినేషన్ హాట్ టాపిక్‌గా మారింది. ఏప్రిల్ నెల నుంచే ఈ సినిమా పట్టాలెక్కనుందని సమాచారం. ఈ ప్రాజెక్ట్ కోసం వంశీ పైడిపల్లి గత ఏడాది కాలంగా పక్కా స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. సల్మాన్ ఖాన్ ఇమేజ్‌కు తగ్గట్టుగా, అదే సమయంలో వంశీ మార్కు ఎమోషన్స్ , స్టైలిష్ యాక్షన్ కలగలిసిన కథను వంశీ రూపొందించినట్లు తెలుస్తోంది. సల్మాన్ కూడా కథ విని ఎంతో ఇంప్రెస్ అయ్యారని అందుకే వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తోంది. ఏప్రిల్‌లో ముహూర్తం షాట్‌తో షూటింగ్ ప్రారంభించి శరవేగంగా పూర్తి చేయాలని చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది. నిర్మాత దిల్ రాజు ఈ సినిమాతో బాలీవుడ్ మార్కెట్‌లో తన ముద్ర వేయాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ఇప్పటికే తెలుగులో ఎన్నో బ్లాక్ బస్టర్లను అందించిన ఆయన సల్మాన్ ఖాన్ వంటి గ్లోబల్ స్టార్‌తో సినిమా చేయడం వల్ల ఈ ప్రాజెక్టుకు పాన్-ఇండియా వ్యాప్తంగా భారీ బిజినెస్ జరిగే అవకాశం ఉంది. భారీ బడ్జెట్‌తో అత్యున్నత సాంకేతిక విలువలతో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు దిల్ రాజు ఎక్కడా రాజీ పడటం లేదని తెలుస్తోంది. వంశీ పైడిపల్లి సినిమాల్లో హీరోలను చాలా స్టైలిష్‌గా ఎనర్జిటిక్‌గా చూపిస్తుంటారు.

బృందావనం, ఎవడు, మహర్షి చిత్రాల్లో హీరోల క్యారెక్టరైజేషన్లు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు సల్మాన్ ఖాన్‌ను ఆయన ఏ రేంజ్‌లో ప్రెజెంట్ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ ఆడియన్స్‌కు నచ్చే మాస్ ఎలిమెంట్స్‌తో పాటు, సౌత్ ఇండియన్ టేకింగ్ స్టైల్ ఈ సినిమాకు ప్రధాన బలం కానుంది. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ బాలీవుడ్‌లో రాజా శివాజీ, మాతృభూమి చిత్రాల్లో నటిస్తున్నారు. వాటితో సంబంధం లేకుండా వంశీ పైడిపల్లి ప్రాజెక్టుకు ప్రత్యేకంగా డేట్స్ కేటాయించినట్లు సమాచారం. ఏప్రిల్ నుంచి షెడ్యూల్స్ ప్లాన్ చేయడంతో ఈ ఏడాది చివరికల్లా లేదా వచ్చే ఏడాది ప్రారంభంలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రం ద్వారా వంశీ పైడిపల్లి బాలీవుడ్‌లో అడుగు పెట్టడం విశేషం. మొత్తానికి టాలీవుడ్ డైరెక్టర్ బాలీవుడ్ సూపర్ స్టార్ క్రేజీ ప్రొడ్యూసర్ కలిస్తే వచ్చే కిక్కు ఎలా ఉంటుందో ఈ సినిమాతో బాక్సాఫీస్ వద్ద చూడబోతున్నాం. ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు, హీరోయిన్, ఇతర నటీనటుల పేర్లు త్వరలోనే అధికారికంగా వెల్లడి కానున్నాయి.

# మళ్లీ పెళ్లి కచ్చితంగా..కానీ అప్పుడే కాదు!



మెగా డాటర్ నటి నిహారిక కొణిదెల వైవాహిక జీవితం గురించి తెలిసిందే. చైతన్య జొన్నలగడ్డతో వివాహ బంధం ముగిసిన తర్వాత నిహారిక పూర్తి దృష్టిని కెరీర్‌పై మళ్లించి నిర్మాతగా బిజీ అయింది. వెబ్ సిరీస్ నిర్మాణంతో పాటు సినిమాలను యాక్టివ్‌గా ప్రొడ్యూస్ చేస్తుంది. యధావిధిగా బుల్లి తెర ఎంటర్‌టైన్‌మెంట్ షోల్లోనూ పాల్గొంటుంది. అయితే నిహారిక రెండవ పెళ్లి నెట్టింట చర్చ అంతే కామన్‌గా మారింది. ఈ నేపథ్యంలో తాజాగా పెళ్లి గురించి వస్తోన్న వార్తలపై స్పందించింది. భవిష్యత్తులో మళ్లీ పెళ్లి ఖచ్చితంగా చేసుకుంటాను. కానీ అప్పుడే కాదు అని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి తన ప్రాధాన్యత కేవలం సినిమా నిర్మాణం, నటనపైనే ఉందని నిహారిక తెలిపారు. ప్రతి ఒక్కరూ పెళ్లి అనేది జీవి తాంతం ఉండాలని కోరుకుంటారు. కానీ కొన్నిసార్లు పరిస్థితులు మనం ఊహించినట్లు ఉండవని తన గత అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. ఒక రిలేషన్‌షిప్ వర్కౌట్ కాకపోవడానికి అనేక కారణాలు ఉంటాయని, ప్రస్తుతానికి తాను ఆ చాప్టర్ నుంచి బయటపడి కెరీర్ గ్రాఫ్‌ను పెంచుకునే పనిలో ఉన్నానని పేర్కొన్నారు. పిల్లలను కనాలనే కోరిక తనకు ఉందని, దాని కోసం పెళ్లి అనేది తప్పనిసరి అని సరదాగా వ్యాఖ్యానించారు. అయితే ఆ సమయం ఎప్పుడు వస్తుందనేది ఇప్పుడే చెప్పలేనని కాలమే అన్ని నిర్ణయిస్తుంది అని ఆసక్తికర సమాధానమిచ్చారు. సరైన వ్యక్తి దొరికినప్పుడు ఖచ్చితంగా మళ్ళీ వైవాహిక బంధంలోకి అడుగుపెడతానని హింట్ ఇచ్చారు. అలాగే ఇంట్లో తన నిర్ణయాలకు తండ్రి నాగబాబు, అన్నయ్య వరుణ్ తేజ్ పూర్తి మద్దతు ఇస్తారని నిహారిక చెప్పుకొచ్చారు. అన్నయ్య వరుణ్ తేజ్, వదిన లావణ్య త్రిపాఠిల వివాహ బంధాన్ని చూస్తుంటే సంతోషంగా ఉంటుందన్నారు. తన విషయంలో కూడా అంతా మంచే జరుగుతుందని ఆమె నమ్మకం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌ను తాను పెద్దగా పట్టించుకోనని, తన వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తానని ధీటుగా సమాధానమిచ్చారు. నిర్మాతగా కమిటీ కుర్రోళ్లు చిత్రంతో నిహారిక మంచి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రాకాస అనే హారర్ కామెడీ సినిమాతో ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్ర ప్రమోషన్లలో భాగంగా ఆమె తన మనసులోని మాటను బయట పెట్టడం మెగా అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. కెరీర్ పరంగా సక్సెస్ అవుతున్న నిహారిక, వ్యక్తిగత జీవితంలో కూడా త్వరలోనే స్థిరపడాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# అనుమానాస్పదంగా వృద్ధురాలు మృతి



**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువ మండలం మేలాపువలస గ్రామంలో శనివారం నాడు అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే మేలాపువలస గ్రామానికి చెందిన మేలాపు సింహాచలం వయసు 70 సంవత్సరాలు వృద్ధురాలు తన పిల్లలు వేరే చోట ఉండడంతో ఆమె ఒంటరిగా తన నివాసంలో ఉంటుంది. శుక్రవారం రాత్రి కొంత సమయం దాకా ఉందని స్థానికులు చెబుతున్నారు. అర్ధ రాత్రి ఏమి జరిగిందో తెలియదు గానీ శనివారం తెల్లవారు జామున పాలు తెచ్చిన వ్యక్తి తలుపు కొట్టి చూడగా మంచంపై వృద్ధురాలు కనిపించడంతో చుట్టుపక్కల వారికి సమాచారం ఇచ్చారు. స్థానికులు వచ్చి చూసి మక్కువ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆవిడ దగ్గర బంగారు గొలుసు లేకపోవడంతో ముక్కు పుడక విరిగి ఉండడంతో స్థానికులు పోలీసు వారికి అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై ఏఎస్ఐ ఎం శ్రీనివాసరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి సింహాచలం మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం సాలూరు సిహెచ్‌సికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

# మక్కువలో క్రికెట్ మైదానం కల నెరవేరింది





**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువ గ్రామంలో యువత దశాబ్దాలుగా క్రికెట్ ఆడేందుకు సరైన మైదానం లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్న విషయాన్ని మక్కువ యువత మక్కువ మండల వైసిపి అధ్యక్షులు మావుడి రంగు నాయుడు దృష్టికి తీసుకొని వెల్లగా ఆయన వెంటనే స్పందించి క్రికెట్ ఆడుకునేందుకు గ్రామ సమీపంలో గల శాంతిశ్వర ఆలయం వద్ద సుమారు రెండు ఎకరాల ప్రైవేట్ స్థలాన్ని గుర్తించి రైతుతో మాట్లాడి ఒప్పందం కుదుర్చుకొని స్థలాన్ని సొంత ఖర్చులతో క్రికెట్ క్రీడా మైదానంగా జెసిబి సహాయంతో తీర్చిదిద్ది యువతకు ఇవ్వటం జరిగింది. శనివారం నాడు క్రీడా మైదానాన్ని లాంఛనంగా యువతతో కలిసి మావుడి రంగు నాయుడు ఆయన చేతుల మీదుగా ప్రారంభించి క్రీడాకారులకు మైదానాన్ని అందించారు. మక్కువ గ్రామ యువత ఆయన చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కవిత్వం విశ్వభాష : డాక్టర్ డివిజి శంకరరావు





**విజయనగరం, (రాజధాని వార్తలు):** కవిత్వం విశ్వభాష అని, మంచి కవిత్వంతో సమాజాన్ని జాగృతం చేయవచ్చునని ప్రముఖ సాహితీవేత్త, రచయిత, మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ డివిజి శంకరరావు పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకుని గీతాంజలి పాఠశాలలో నిర్వహించిన కవితోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ మంచి కవిత్వం చిరస్థాయిగా ఉంటుందని అన్నారు.తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ సమాజ హితవు కోరేదే సాహిత్యమని, తెలుగు సాహిత్యంలో కవితా ప్రక్రియ ఉత్కృష్టమైనదని, మంచి కవిత్వంతో మార్పు సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో ముందుగా రచయిత కాగు పాటి నారాయణమూర్తి రాసిన భావ కవితా వీచికలు కవితా సంపుటిని గురు ప్రసాద్‌తో కలిసి డాక్టర్ డివిజి శంకర్రావు ఆవిష్కరించారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జివి శ్రీనివాస్, డోకి చంద్రశేఖర్, దాసరి పద్మ, లింగాల నరసింగరావు, సాలూరి సంతోషి, పైడిరాజు, ముళ్లపూడి సుభద్రాదేవి తదితరులు తమ కవిత్వంతో అలరించారు. విశ్రాంత ఆంగ్ల ఉపన్యాసకులు ఆరికతోట సూర్య ప్రకాశరావు ఆంగ్లరచయితల సాహిత్యంలో గొప్పతనాన్ని వివరించారు. ఈ సమావేశంలో గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ ఎ.శ్రీనివాసరావు, డైరక్టర్ రాజేష్ పాల్గొన్నారు.

# జిల్లాలో డిమాండ్‌కు సరిపడా గ్యాస్ సరఫరా

## - అవసరం మేరకు మాత్రమే బుకింగ్ చేసుకోవాలి - గ్యాస్ పొదుపుగా వాడుకోవాలి : జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** జిల్లాలో గృహ వినియోగ గ్యాస్‌కు కొరత లేదని, డిమాండ్‌కు సరిపడా సరఫరా జరుగు తుందని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఆందోళన చెందవద్దని డిమాండ్ సరిపడా గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్యాస్ పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ప్రజలు అవసరం మేరకు మాత్రమే గ్యాస్ కొనుగోలు చేయాలని, ఆందోళన చెంది అనవ సరంగా బుకింగ్ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. డిమాండ్, సప్లయిలో అంతరాన్ని తగ్గించుటకు తగు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సివిల్ సప్లయ్ అధికారులను అదేశించారు. గ్యాస్ డిమాండ్ నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేపట్టాలని



తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ జనసేన పార్టీ నగర కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గంనకు సంబం దించిన వివిధ రకముల అనారోగ్య సమస్యలతో బాధపడిన పేద కుటుంబములకు చెందినవారు చికిత్స అనంతరము ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, ముఖ్య మంత్రి వారు, సదరు కుటుంబాల వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తము చెక్కుల ద్వారా ఆర్ధిక సహాయము అందజేశారు. సదరు చెక్కులను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసినారు.

సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారుల వివరాలు:

1) 29 వ వార్డుకి చెందిన బల్లంకిలా శ్రీనివాసరావుకి రూ, 73,752/-, 2) 39వ వార్డుకు చెందిన మైలపల్లి జోగేంద్రకి రూ, రూ,4,00,000/-, 3) 39వ వార్డుకు చెందిన దూడ దానమ్మకి రూ, 54,838/-, 4) 39వ వార్డుకి చెందిన కంచర్ల గణేష్‌కి రూ, 35,000/-, 5) 36వ వార్డుకి చెందిన జామి బాలరాజుకి రూ, 33,752/-, 6) 37వ వార్డుకి చెందిన మైలపల్లి గోవింద్ కి రూ, 41,906/-, 7) 34వ వార్డుకి చెందిన బొడ్డి నారాయణకి రూ, 25,424/-, 8) 35వ వార్డుకి చెందిన దమ్ము కుమారికి రూ, 14,000/-, మొత్తం రూ 6,78,672/- విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు.

ఈ కార్యక్రమంలో బాధితులతో పాటు ఆయా వార్డులకు చెందిన కూటమి వార్డ్ కార్పొరేటర్లు, వార్డ్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వివిధ వార్డు నుంచి వచ్చిన ప్రజల నుంచి సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాసరావు వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, పరిష్కారం కాని సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా వార్డుల స్థానిక నేతలు పాల్గొన్నారు.

# మండలి ప్రతిపక్ష నేత "బొత్స"కు నియోజకవర్గ వైకాపా నాయకుల పరామర్శ





**గజపతినగరం (విజయనగరం), (రాజధాని వార్తలు):** శాసన మండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి, జిల్లా వైకాపాకు పెద్దదిక్కు అయిన బొత్స సత్యనారాయణను నియోజకవర్గ వైకాపా నాయ కులు శనివారం నాడు పెద్ద సంఖ్యలో ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా బొత్స ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రస్తుతం తన ఆరోగ్యం బాగానే ఉందని తన ఆరోగ్య పరిస్థితిపై ఎటువంటి ఆందోళన చెందవద్దని గజపతి నగరం నియోజకవర్గ నాయకులకు భరోసా ఇచ్చారు. ఇటీవల శాసనమండలి సమావేశాలు జరుగుతున్న సమయంలో మండలి ప్రతిపక్ష నేత బొత్స స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయనను కుటుంబ సభ్యులు హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. చికిత్స అనంతరం ఆయన విజయనగరంలో ఉన్న తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

ప్రస్తుతం బొత్స ఆరోగ్యం కుదుటపడిందని పార్టీ శ్రేణుల సమాచారం. బొత్సను పరామర్శించిన వారిలో గజపతి నగరం మండల నాయకులు మండల సురేష్, జడ్పిటిసి గార తవుడు, కరణం ఆదినారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు, పురిటిపెంట నాయకులు సన్యాసిరావు, గోపి, రాజు, బొండపల్లి మాజీ ఎంపీపీ బంగారమ్మ, బెల్లాన త్రినాధ రావు, ఏనుగుల శ్రీను, కర్రీ లక్ష్మణ, కనకల సుబ్రహ్మణ్యం, పైడిప నాయుడు, గేదెల ఈశ్వరరావు, రెడ్డి పద్మావతి, గోవింద, కాము నాయుడు దత్తిరాజేరు మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకాశం కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరం






**కోట, (రాజధాని వార్తలు):** కోట మండలం విద్యానగర్ గ్రామంలోని ప్రకాశం కాలనీలో గూడలి పంచాయతీ వార్డు మెంబర్ వైఎస్ఆర్ సీపీ కార్యకర్త ఎగుముదురి. మనీ నివాస గృహం వద్ద చెందోడు గ్రామానికి చెందిన ఎంవీ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మిల జ్ఞాపకార్థం వారి చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజల్వన చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో ప్రకాశం కాలనీకి చెందిన గిరిజనులు వివిధ కాలనీ వాసులు పాల్గొని కోట పట్టణానికి చెందిన రమేష్ ఐ కేర్ కంటి వైద్య నిపుణులు వి రమేష్ బాబు ఆధ్వర్యంలో కంప్యూటర్ పరీక్షలు చేయించుకుని దృష్టి లోపం ఉన్న వారిని గుర్తించారు. దృష్టిలోపం ఉన్నవారికి అతి తక్కువ ధరలో కంటి అద్దాలు, కంటిలో పొరలు శుక్లాలు ఉన్నవారికి నెల్లూరు వాసన్ ఐ కేర్ నందు ఉచితంగా కంటి ఆపరేషన్‌లు నిర్వహిస్తారని ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 100 మంది గ్రామ ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో పదిమంది కంటి ఆపరేషన్లకు గుర్తించారు. ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవసరమైన వారికి కంటి చుక్కల మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్ప వరకు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, వైఎస్ఆర్సిపి నాయకులు ఎగుముదురి మనీ, వంజివాక రమేష్ బాబు, టెక్నీషియన్స్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారీగా విజయదుర్గ అమ్మవారి వార్షికోత్సవ పూజలు





**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామంలోని శ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయంలో వార్షికోత్సవ పూజలు గత రెండు రోజులుగా ఘనంగా జరుగు తున్నాయి. ఈనెల 20వ తేదీ నుంచి మూడు రోజులు పాటు జరిగే మహోత్సవంలో భాగంగా శనివారం గ్రామంలో 108 మహిళలచే 108 బోనాలతో అమ్మవారికి అష్టోత్తర శత ఘటాభిషేకం పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్మార్త ఆగమ పండిత పురోహితులు కొక్కిరిగడ్డ సీతారామ శర్మ నేతృత్వంలో ఈ పూజలు వైభవంగా నిర్వహించారు. తొలుత 108 మంది ముత్తైదువులతో కలశాలతో గ్రామంలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అలాగే ఆలయంలో ముత్తైదువులతో సామూహిక అర్చనలు, కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా ముగింపు పూజలుగా 22వ తేదీ ఆదివారం ఉదయం ఆలయంలో చండీ హోమం, అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ నాయకులు తెలిపారు. ఈ పూజల్లో ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయలక్ష్మి అమ్మవారి దీవెనలు పొందాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# శ్రీరామనవమి కంటే ముందుగానే నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పనుల జాతర : మంత్రి ఆనం

**- నెల్లూరు రూరల్‌లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి 240 అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి ఆనం - స్వశక్తితో ఎదిగిన నాయకుడు కోటంరెడ్డి... కోటంరెడ్డి సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం - జనగణన పూర్తయ్యాక మూడు అసెంబ్లీ నియోజకవర్గాలుగా నెల్లూరు - ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని పడారుపల్లిలో అభివృద్ధి పనుల జాతరను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరుల సమష్టి కృషితో రూ.27 కోట్ల వ్యయంతో చేపట్టిన 240 అభివృద్ధి పనులను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎంపీకి కోటంరెడ్డి సోదరులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, శ్రీరామ నవమికి ముందుగానే నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పనుల జాతర ప్రారంభించడం ఆనందదాయకమని అన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రశంసించారు. నెల్లూరు రూరల్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, ఇది ఒకప్పుడు తాను ప్రాతినిధ్యం వహించిన రాపూరు నియోజకవర్గ పరిధిలో భాగమని గుర్తుచేశారు. ఎమ్మెల్యేకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రూరల్ అభివృద్ధిలో అందరం భాగస్వాములమవుతామని స్పష్టం చేశారు. నగరాభివృద్ధి కోసం మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమన్వయంతో మేయర్, డిప్యూటీ మేయర్ నిధులను సమీకరించి నగర కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచాలని సూచించారు. దేవాదాయ శాఖ పరంగా రూరల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, 29 ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకం కింద ప్రతి నెలా 10,000 చొప్పున సహాయం అందిస్తున్నామని చెప్పారు. నాలుగు పురాతన ఆలయాల పునర్నిర్మాణానికి 10.40 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా కొత్త ఆలయాల నిర్మాణం చేపడుతున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 5,000 పైగా ఆలయాలను ?700 కోట్లతో నిర్మిస్తున్నామని వివరించారు. 2027లో గోదావరి, 2028లో కృష్ణ పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని, పింఛన్లు పెంచి ప్రతి నెల ఇంటికే పంపిస్తున్నామని, "అన్నదాత సుఖీభవ" ద్వారా రైతులకు ఏడాదికి 20,000 అందిస్తున్నామని తెలిపారు. "తల్లికి వందనం" పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దివ్యాంగులకు కూడా ఉచిత ప్రయాణం కల్పించామని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామని, పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు. పోర్టుల నిర్మాణం ద్వారా మత్స్యకారులను ఆదుకుంటున్నామని, ప్రతిపక్షాలు అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. రైతాంగానికి అండగా జిల్లాలో 161 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఇప్పటికే 18,013 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు చేస్తున్నామని తెలిపారు. రైతులు ఎంత ధాన్యం ఇచ్చినా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే స్పష్టం చేశారని అన్నారు. రాష్ట్రంలో జనగణన అనంతరం డీలిమిటేషన్ ప్రకారం అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉందని, నెల్లూరు మూడు నియోజకవర్గాలుగా మారే అవకాశం ఉందని సూచించారు. కష్టపడి పని చేసే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. 2029 నాటికి తన రాజకీయ ప్రస్థానం 46 సంవత్సరాలు పూర్తవుతుందని, సుదీర్ఘ కాలం పాటు ప్రజల మధ్య గడుపుతూ ఎటువంటి మచ్చ లేకుండా రాజకీయ జీవితం కొనసాగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రజలు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్వయంకృషితో ఎదిగిన నాయకుడని, కోటంరెడ్డి సోదరులతో తనకు సోదర భావం ఉందని, వారి భవిష్యత్తుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక శైలి కలిగిన నాయకుడని, అదే శైలితో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశారని ప్రశంసించారు. పడారుపల్లికి రావడం ఆనందంగా ఉందని, రూరల్ నియోజకవర్గంలోని ఆమంచర్ల వద్ద పెద్ద పరిశ్రమ రానుందని, దాని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే 613 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గతంలో భూగర్భ డ్రైనేజీకి 500 కోట్లు, ప్రస్తుతం 140 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రాజధాని నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. భారీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని, "క్వాంటం వ్యాలీ" ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో పూర్తి చేసిన, టెండర్ దశలో ఉన్న, ప్రారంభించబోయే పనులు కలిపి 613 కోట్ల వరకు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కొండాయపాలెం గేట్, బీవీనగర్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జ్‌కు 31 కోట్లు మంజూరు చేసినట్లు, త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడ్కో చైర్మన్ అజయ్, నగర మేయర్ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మేయర్ భాను శ్రీ, స్థానిక కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో భారీ స్థాయిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నగర ఏఎస్పీ దీక్ష ఆద్వర్యంలో 4 లాడ్జిలో రైడ్ చేసిన పోలీసులు. రైడ్‌లో విస్తుపోయే నిజాలు కనుగొన్నట్లు వెల్లడించిన ఏఎస్పీ. ఏఎస్పీ దీక్ష తెలిపిన వివరాల మేరకు చిన్న బజారు పోలీసు లిమిట్స్‌లో నాలుగు లాడ్జిల్లో వ్యభిచారం నిర్వహణ. శైలా లాడ్జి,మానసలాడ్జి, PSK,PVK లాడ్జిలో వ్యభిచారం. పోలీసులకు వారం క్రితం వ్యభిచారంపై సమాచారం ఉంది, నిఘా ఉంచి ఈ రోజు రైడ్ చేసాము. రైడ్‌లో వ్యభిచారంలో భాగస్వాములుగా వున్న 30 మందిని, 5 మంది హోటల్ యాజమానులు ఉన్నట్టు గుర్తించాం. ఘటనా స్థలంలో 27 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని, 5 హోటల్స్ కూడా సీజ్ చేశాం. ఓ రూమ్‌లో ఒక్క అమ్మాయి నలుగురు కాలేజీ విద్యార్థులు గ్రూప్ సెక్స్‌లో ఉన్నట్టు గుర్తించాం. ఇతర రాష్ట్రాల నుండి అమ్మాయిలను తీసుకు వచ్చి వ్యభిచారం నిర్వహణ. ప్రతిరోజూ అమ్మాయిలు ఫొటోలు పెట్టి ఒక్కో అమ్మాయికి ఒక్కో రేటు ఫిక్స్ చేస్తున్న ఓ వ్యక్తి. జిల్లా ఎస్పీ ఆదేశాలతో నెల్లూరులో హోటల్స్‌పై నిరతరం నిఘా ఉంచుతాం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

# నవ దుర్గాలయంలో చండీ హోమ పూజలు





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట పట్నంలోని నవదుర్గ ఆలయంలో వసంత నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు 27 నక్షత్రాలకు సంబంధించి చండీ హోమ శాంతి పూజలను శాస్త్రవేత్తంగా జరిపిస్తున్నట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారిణి, దేవి పుత్రిక కనక విజయలక్ష్మి అన్నారు. వసంత నవరాత్రుల మహోత్సవంలో భాగంగా రెండో రోజు చండీ హోమ పూజల సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవరాత్రులు తొమ్మిది రోజులు పాటు నవదుర్గలకు శాంతి హోమాలతో పాటు చండీ హోమ పూజలను లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేద పండితులు, ఆసాధులు అళ్ళక్కి రాంబాబు నేతృత్వంలో ఈ చండీ హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నవరాత్రి ఉత్సవాలు చివరి రోజు 28వ తేదీన నవదుర్గలకు శాంతి హోమాలు నిర్వహించి భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం ఆలయ వద్ద నిర్వహి స్తున్నట్టు ఆమె చెప్పారు.

ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా ఈ చండీ హోమ పూజలను నిర్వహిస్తున్నట్టు ఆలయ అధికారిణి కనక విజయలక్ష్మి చెప్పారు. ఈ పూజలో జిల్లా పరిధిలోని ప్రముఖులు పాల్గొన్నట్టు చెప్పారు. ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించాలని ఈ సందర్భంగా ఆలయ అధికారిని కనక విజయలక్ష్మి తెలిపారు.

# స్పెషల్ ఆఫీసర్ రత్నమణి బాధ్యతలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మున్సిపల్ ప్రత్యేక అధికారిగా కాకినాడ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రత్నమణి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈనెల 17వ తేదీతో మున్సిపల్ కౌన్సిల్ గడువు ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయా మున్సిపల్ కార్యాలయాలకు ప్రత్యేక అధికార్లను నియమించిన విషయం విదితమే. ఈ మేరకు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టడానికి సామర్లకోట మున్సిపల్ ఆఫీస్‌కి చేరుకున్న రత్నమణికు మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్య ఆధ్వర్యంలో అధి కారులు ప్రత్యేక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మీడియాతో మాట్లాడుతూ సామర్లకోట మున్సిపల్ పరిస్థితులను పరిశీలించి, జిల్లా అధికారుల సహకారంతో సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బందిని పరిచయం చేసుకుని పట్టణ పరిస్థితులపై తెలుసుకున్నారు.

# జపాన్ పరిశోధనా కేంద్రానికి ఎంపికైన సత్య ప్రవీణ్

**- విద్యార్థి సత్య ప్రవీణ్‌ను అభినందించిన ఎమ్మెల్యే ఆనందరావు**



**అమలాపురం, (రాజధాని వార్తలు):** అంతర్జాతీయ స్థాయిలో వైజ్ఞానిక రంగంలో ప్రతిభ కనబరిచి జపాన్‌లోని ప్రతిష్టాత్మక "సకురా" పరిశోధనా కేంద్రాన్ని సందర్శించే అరుదైన అవకాశం దక్కించుకున్న అమలాపురం మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థి నక్కా సత్య ప్రవీణ్‌ను అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అభినందించారు. అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విద్యార్థి సత్య ప్రవీణ్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యే ఆనందరావును కలిసి సత్య ప్రవీణ్‌కు దక్కిన అవకాశాన్ని వివరించారు. ఎమ్మెల్యే విద్యార్థి ప్రవీణ్ ను శాలువాతో సత్కరించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. దేశవ్యాప్తంగా ఎంపికైన 120 మందిలో మన అమలాపురం విద్యార్థి ఉండటం, జాతీయ స్థాయిలో టాప్-60లో నిలవడం మన జిల్లా విద్యా వ్యవస్థకే గర్వకారణమన్నారు. ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం హర్షించదగ్గ విషయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి వల్ల మన పాఠశాలలు కార్పొరేట్ స్థాయికి దీటుగా ఎదుగుతు న్నాయని అన్నారు. ప్రవీణ్‌ను తీర్చిదిద్దిన సైన్స్ ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులు ఘన సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.ఎన్. వెంకటేశ్వర, రాయుడు శ్రీనివాసరావు, కె.ఆర్.ఎన్. ప్రసాద్, ఎం.చంద్ర మోహన్, మట్టపర్తి శ్రీనివాసరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు ఉపయోగిస్తున్న హోటల్స్‌పై దాడులు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణంలో రెవెన్యూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహశీల్దార్ నిహెచ్ వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక హోటల్స్ నందు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు బదులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు ఉపయోగిస్తున్న హోటల్‌పై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ తెలుపుతూ హోటల్స్ నిర్వాహకులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు ఉపయోగిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. అలాగే పలు హెూటల్స్‌లు తనిఖీలు నిర్వహించి, 6ఎ కేసు నమోదు చేసి డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ తనిఖీలలో ఆమె వెంట ఎం.ఎస్.ఓ.భారతి, వీఆర్వోలు గంగాధర్, కిరణ్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మండడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# రూ. 88.41 కోట్లతో కావలి ప్రజల దాహార్తి తీర్చేందుకు అమృత్ పథకాన్ని ప్రారంభించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

## - అమృత్ పథకం పనుల పురోగతిపై అధికారులతో చర్చించిన 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్



**కావలి, (రాజధాని వార్తలు):** కావలి పట్టణ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రారంభించిన అమృత్ పథకం మేలు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచేలా పైలాన్‌ను పునః ప్రారంభిస్తామని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ స్పష్టం చేశారు. కావలి పోలీస్ అతిథి గృహంలో కమిషనర్ శ్రావణ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు ఎ.గిరిధర్, పి సాయిరాంతో అమృత్ పథకం పనుల పురోగతి, నూతనంగా విడుదలైన నిధులు, యు వై డి ఎఫ్ ద్వారా మంజూరైన 22.8 కోట్ల నిధులు, ప్లాన్ గ్రాంట్ ద్వారా మంజూరైన 150 కోట్ల నిధులకు సంబంధించి 20 సూత్రాలు అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ సమీక్షించారు. పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. అనంతరం కావలి తాసిల్దార్ కార్యాలయం సమీపంలో అమృత్ పైలాన్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లంకా దినకర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం 2015 - 16లో చేసిన విన్నపాన్ని మన్నించి నాటి కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ముప్పవరపు వెంకయ్యనాయుడు చొరవతో కావలి పట్టణ ప్రజల త్రాగునీటి అవసరాల కోసం అమృత్ పథకం క్రింద కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిధులకు జీ.ఓ నెం 323, తేదీ : 29-08-2017 ద్వారా 59.30 కోట్ల రూపాయిలు మరియు మురుగు నీటి శుద్ధి కోసం జీ.ఓ నెం 82, తేదీ : 03-03-2017 ద్వారా 29.11 కోట్ల రూపాయిలు కలిపి మొత్తం 88.41 కోట్ల రూపాయలను అమృత్ 1.0 నిబంధనలు ప్రతికూలంగా ఉన్నా, వెంకయ్య నాయుడు అవసరమైన మార్పులు చేసి నిధులు విడుదలకు ఆమోదం తెలిపారు. ఈ నిధుల ద్వారా కావలి పట్టణంలో అదనంగా 7,350 గృహాలకు నీటి సరఫరా కోసం వినియోగించడానికి 19.125 కి.మీ మేరకు పైప్ లైన్ నెట్వర్క్ కోసం వెంకయ్య నాయుడు చొరవతో జరుగుతున్న అమృత్ 1.0 పనుల అభివృద్ధి స్ఫూర్తికి గుర్తింపుగా 8 జనవరి 2018న మంత్రి నారా లోకేష్ పైలాన్‌ను ఆవిష్కరించారని చెప్పారు. అమృత్ 1.0 ద్వారా కావలి ప్రజలకు త్రాగునీరు ఇవ్వాలని డబుల్ ఇంజన్ సర్కార్ 2017 లోనే నిధులు విడుదల చేస్తే, 2019 - 24 మధ్యలో గత ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేయకుండా అమృత్ పథకం స్ఫూర్తి అయిన పైలాన్‌ను 10 ఏప్రిల్ 2020న గత ప్రభుత్వ నేతల ప్రోద్బలంతో కూల్చివేశారు. తిరిగి 2024లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమృత్ పథకం పనులను మళ్లీ ప్రారంభించామని చెప్పారు. అదేవిధంగా అమృత్ పథకానికి చిహ్నంగా నారా లోకేష్ ఆవిష్కరించిన పైలాన్‌ను గత పాలకులు ధ్వంసం చేసిన స్థానంలోనే కావలిలో నేడు డబుల్ ఇంజిన్ సర్కార్ పునర్నిర్మించి ఆ స్ఫూర్తి చిహ్నాన్ని ప్రజల మనసులో నిలపడానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రవణ్ కుమార్ చొరవ తీసుకొని పైలాన్ పునర్నిర్మాణం చేపట్టారని, మరో 15 రోజుల్లో పైలాన్ పనులు పూర్తవుతాయని లంకా దినకర్ చెప్పారు. 88.41 కోట్ల రూపాయిల అమృత్ 1.0 నిధులతో 2019 ముందు చాలా వేగంగా పనులు జరిగాయి. 2019-24 మధ్య చాలా మందకొడిగా జరిగాయి. ప్రస్తుతం అన్ని పనులు పూర్తి చేసుకునే దశలో ఉన్నాం. అమృత్ 2.0 క్రింద 14.26 కోట్ల రూపాయిల పనులు ఏప్రిల్ 2026 నుండి ప్రారంభం అవుతాయి. నేడు అమృత్ 2.0 లో మరలా ఇప్పుడు మరొక 14.26 కోట్ల రూపాయలను వెనుకబడిన వర్గాలు నివసించే కాలనీలలో త్రాగు నీటి మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేటాయించడం జరిగింది. అమృత్ పథకం నిధులు మాత్రమే కాకుండా మరో 22 కోట్ల రూపాయిల యుఐడీఎఫ్ నిధులతో పూర్తిగా కావలి పట్టణంలో కుళాయి ద్వారా సురక్షిత త్రాగు నీరు అందించే ప్రణాళికలను డబుల్ ఇంజన్ సర్కార్ తయారు చేసింది. ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ వికాసం కోసం నిరంతరం ప్రజ సేవే పరమావధిగా ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా లంకా దినకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ఎ.గిరిధర్, పి సాయిరాం, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సిపిఐ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష

**శ్రీకాళహస్తి టౌన్, (రాజధాని వార్తలు):** నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం మేజర్ పంచాయతీలో వున్న ఎల్ఐసి కాలనీ, ఈదులగుంట కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా నాయకులు మించల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ అగర్వాల్ కంటి హాస్పిటల్, సిబ్బంది ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కాలనీలలో ఉచితంగా కంటి పరీక్ష చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అగర్వాల్ కంటి హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది గ్రామీణ ప్రాంతాలలో ఉచితంగా సేవ చేయటం జరుగుతుందన్నారు. ఇలాంటి సేవలను నిరుపేదలకు మంచి శుభమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈశ్వర్, గోపి, గ్రామస్తులు ఎడం సుబ్బమ్మ, పరశురామయ్య ధనలక్ష్మి, వెంకటమ్మ, సుబ్బమ్మ, మంగమ్మ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ఆసుపత్రులు గ్రామాలలో వైద్య సేవలందించాలి

**అల్లవరం, (రాజధాని వార్తలు):** పట్టణాలలోని కార్పొరేట్ ఆసుపత్రిలు గ్రామాలలో పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందించాలని సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అన్నారు. అల్లవరం మండలం బోడసకుర్రు పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం అమలాపురం పట్టణానికి చెందిన రోహిణి తల్లి పిల్లల ఆసుపత్రి వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, ప్రముఖ గర్భిణీ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వి శారద ప్రజలకు వైద్య సేవలు అందించారు. సుమారు 150 మందికి వైద్య సేవలు అందించారు. చిన్నపిల్లలకు అవసరమైన వైద్య పరీక్షల నిర్వహించి ఉచితంగా మం దులు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించిన రోహిణి తల్లి పిల్లల ఆసుపత్రి వైద్యులు వి ఎస్ ఎస్ మూర్తి, వి శారదలను సర్పంచ్ విజయలక్ష్మి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు చింతం శ్రీను, పంచాయతీ కార్యదర్శి చిట్టిబాబు, ఇళ్ల వినాయక రావు, రొక్కాల నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ మొయిల గణపతి, దొమ్మేటి రాధాకృష్ణ, ముత్యాల బాబి,హెల్త్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకై పటిష్టమైన చర్యలు : ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్

**ఆలమూరు, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆం.అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పి రాహుల్ మీనా వారి ఉత్తర్వుల మేరకు, కొత్తపేట డి.ఎస్.పి సుంకర మురళీ మోహన్ ఉత్తర్వుల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగముగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనమునకు వచ్చే భక్తులకు రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ మరియు ఆత్రేయపురం ఎస్సై రాము మరియు సిబ్బంది హెల్మెట్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. అదేవిధముగా హెల్మెట్‌లు లేని సుమారు 50 మంది వాహనదారులచే వాడపల్లి గ్రామానికి అప్పటికప్పుడు హెల్మెట్లను రప్పించి, వాహనదారులచే కొనుగోలు చేయించడం జరిగింది. ప్రస్తుతం కొత్త చట్టాల ప్రకారం శిక్షలు విధించడం జరుగుతుందని వాహనదారులను పోలీస్ అధికా రులు హెచ్చరికలు జారీ చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, అదే విధముగా హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని, తమ కోసం ఇంటి వద్ద భార్య, పిల్లలు తల్లితండ్రులు ఎదురుచూస్తూ ఉంటారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని వాహనదారులకు సీఐ విద్యా సాగర్, ఎస్సై ఎస్ రాము సూచించారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan